జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
శనివారం 04-04-2026
స్టేట్ న్యూస్
WWW.DASHANEWS.COM

# చెన్నైకి మరో ఓటమి

ఐపీఎల్ 2026లో తొలి విజయాన్ని నమోదు చేస్తుందనుకున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు మళ్లీ ఓటమి తప్పలేదు. భారీ స్కోర్ చేసినా హోం గ్రౌండ్‌లో భంగపాటే మిగిలింది. బౌలింగ్ వైఫల్యంతో చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నై ఓడిపోయింది. 210 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ మరో పది బంతులు మిగిల్చి మరీ ఛేదించింది. ఈ మ్యాచ్‌తో పంజాబ్ కింగ్స్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్ నిర్దేశించిన 210 భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన పంజాబ్ ఆరంభం నుంచే విధ్వంసం సృష్టించింది. ఓపెనర్ ప్రియాన్షు ఆర్య దొరికిన బంతి దొరికినట్టు బౌండరీ బాదేశాడు. ఒకానొక దశలో ఐపీఎల్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ బాదేస్తాడని అనుకున్నా మ్యాట్ హెన్రీ బౌల్డ్ చేయడంతో ఆ రికార్డు ఆగిపోయింది. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ నిలకడగా ఆడుతూ స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాడు. 34 బంతులు ఆడిన ప్రభ్‌సిమ్రాన్ ఆరు ఫోర్లు, ఒక ఫోర్‌తో 43 పరుగులు చేసి అనవసర రనౌట్‌కు ప్రయత్నించి వికెట్ కోల్పోయాడు. మూడు వికెట్లు పడిన తర్వాత కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తనదైన శైలిలో ఆడి పంజాబ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. పంజాబ్ కింగ్స్ 18.4 ఓవర్లలో 210 స్కోర్ చేసి 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో పంజాబ్ పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్‌కి వెళ్లగా, సీఎస్కే బాటమ్ ప్లేస్‌లోనే ఫిక్స్ అయింది.



దొడ్డి కొమురయ్య

# గొప్ప విప్లవ వీరుడు

**హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ.. ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో కొమురయ్య విగ్రహావిష్కరణ**

**హాజరైన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్**

దశ, ఎల్బీనగర్, : దొడ్డి కొమురయ్య గొప్ప విప్లవ వీరుడు, దొరలపై పోరాటం చేసిన గొప్ప మహనీయుడు అని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. శుక్రవారం ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ తదితరులు ఆవిష్కరించి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కురుమ యువ చైతన్య సమితి నియోజకవర్గ అధ్యక్షుడు కాలిన మల్లేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమరయ్య అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో బలహీన వర్గాల పాత్ర గొప్పదన్నారు. కొమరయ్య తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారన్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు న్యాయం జరిగినప్పుడే సామాజిక తెలంగాణ సాధ్యం అవుతుందన్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కొమురయ్య తన ప్రాణాలను లెక్కచేయకుండా నిజాం నియంతృత్వ పాలనను ఎదిరించి పోరాడరని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. కురుమ కులస్తులు రాజకీయంగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేశ్ కురుమ మాట్లాడుతూ.. కురుమలకు కార్పొరేషన్ పదవులతోపాటు కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ... ఐక్యత, చైతన్యం ద్వారానే బీసీలు రాజకీయంగా.. ఆర్థికంగా, వ్యాపారంగా ఎదుగగలరన్నారు. నిజాం అరాచక పాలన, దేశ్ ముఖ్ ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో బహుజనులు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు. డబ్బుమయమైన ప్రస్తుత రాజకీయాలను ఆర్థికంగా ఎదుర్కొనే ఎదుర్కొనే స్తోమత బీసీలకు లేదని.. కేవలం చైతన్యం ద్వారానే రాజ్యాధికారం సాధించగలమని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ, ఈశ్వరమ్మ యాదవ్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, కేవైసీఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మందుల విద్యాసాగర్, కర్రె శంకర్, మందుల సత్యం, నర్రి వెంకన్న, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ, రాష్ట్ర నాయకులు రవికుమార్ కురుమ, వెంకటేశ్ కురుమ, గౌడ్ రాజకుమార్, రావుల ఐలయ్య, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, బుద్ద సత్యనారాయణ, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్ గారు, రేణుగౌడ్ గారు, శరత్ యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు.




# కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త : సీపీ సజ్జనార్

**పక్వానికి వచ్చేందుకు ప్రమాదకరమైన రసాయనాల వినియోగం.**


**దశ, హైదరాబాద్:** కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్తగా ఉండాలని.. సీపీ సజ్జనార్ సూచించారు. కొంతమంది వ్యాపారులు.. మామిడి పండ్లను తొందరగా పక్వానికి వచ్చేందుకు ప్రమాదకరమైన రసాయనాలను ఉపయోగిస్తున్నారని తెలిపారు. పచ్చగా ఆకర్షణీయంగా కనిపిస్తున్న ప్రతీ మామిడి పండును మంచిది అని కొనుగోలు చేస్తే.. మన అనారోగ్యాన్ని మనమే తెచ్చుకున్నట్లు అవుతుందని సీపీ సజ్జనార్ తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రస్తుతం వేసవి కాలం రావడంతో మామిడి పండ్ల సీజన్ వచ్చేసింది. పండ్లలో రారాజు అయిన మామిడి పండు పేరు వింటేనే నోట్లో నీళ్లు ఊరుతున్నాయి. మార్కెట్లో బంగారు వర్ణంతో.. చూస్తేనే తినాలనే విధంగా.. నిగనిగలాడే మామిడి పండ్లు.. బండ్లు, దుకాణాల్లో సందడి చేస్తున్నాయి. రకరకాల మామిడి పండ్లు అన్నీ మార్కెట్‌కు రావడంతో మ్యాంగో లవర్స్ ఆనందంలో మునిగిపోతున్నారు. అయితే ఇప్పుడు మామిడి పండ్ల ప్రియుల గుండె గుభేల్ మనే వార్త వచ్చింది. కొందరు కాసుల కక్కుర్తి ఉన్న వ్యాపారులు.. మామిడి పండ్లను రసాయనాలతో మగ్గించి.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ విషయంపై హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా.. ప్రజలను అప్రమత్తం చేశారు. కల్తీ మామిడి పండ్లకు సంబంధించిన సమాచారాన్ని ఫోన్ చేసి చెప్పాలని వెల్లడించారు.వేసవి రాకతో పండ్లలో రారాజైన మామిడి పండ్లు మార్కెట్‌లో సందడి చేస్తోందని.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషపు కోరలు దాగి ఉన్నాయన్న నిజాన్ని ప్రజలు విస్మరించకూడదని సజ్జనార్ అలర్ట్ చేశారు. కల్తీ మామిడి పండ్ల సమాచారం తెలిస్తే డయల్ 100కి గానీ.. హెచ్‌ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు సమాచారం ఇవ్వాలని సజ్జనార్ ప్రజలకు వెల్లడించారు.

# కేరళ పరిపాలనపై రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు

**మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు**



దశ, ఎల్బీనగర్, : కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వ పాలన, ముఖ్యమంత్రి విజయన్ పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు విమర్శించారు. తెలంగాణలో ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయని రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల సీఎంపై విమర్శలు చేయడం దారుణమన్నారు. సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు శుక్రవారం మన్సూరాబాద్ లోని సహారా ఎస్టేట్స్ లో ఆయన తన నివాసంలో మాట్లాడారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన కేరళ ప్రభుత్వంపై విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి నోరు అదుపులో ఉండాలని, ఆయన చెప్పినట్లుగానే కేరళ అఖిలపక్షాన్ని తెలంగాణలో తీసుకొచ్చి ఆరు గ్యారంటీల అమలు తీరుపై మాట్లాడేందుకు దమ్ముందా? అని సవాల్ విసిరారు. కేరళ ప్రభుత్వం విద్యా, వైద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో, పంచాయతీరాజ్ వ్యవస్థలో అన్ని రంగాల్లో దేశానికి రోల్ మోడల్ గా కేరళ ఉండడంతోనే కరోనా సమయంలో ప్రజలకు అక్కడి ప్రభుత్వం అండదండగా ఉండడంతోనే రెండోసారి వామపక్ష పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేరళను సందర్శించి అక్కడి వైద్యవిధానాన్ని తెలుసుకుని తెలంగాణలో బస్తీ దావఖానాను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. విజయన్ అనుభవం అంత వయస్సు రేవంత్ రెడ్డికి లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలో మహిళలకు రూ, 2500, వ్యవసాయ కూలీలకు రూ,1200,కల్యాణలక్ష్మిపథకంలో తులం బంగారం, రూ,1,16,000 నగదు బదిలీ అమలు అయ్యాయా? అని ప్రశ్నించారు. రేవంత్ రాకతో వృత్తి సంఘాలు నిర్వీర్యమయ్యాయని మండి పడ్డారు. ఆరు గ్యారెంటీలపై ప్రజలు నిలదీస్తారని, వాటిని పక్కదోవ పట్టించేందుకు ఎన్నికల వాగ్దానాలను పక్కకు పెట్టి, కొత్తవాటిని తీసుకువచ్చి ప్రజల మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్టు ఉద్యోగులను తొలిగిస్తున్నారని, మంత్రులు ఉన్న నియోజకవర్గాలకు నిధులు వస్తున్నాయని అసెంబ్లీలో అధికార పార్టీ ఎమ్మెల్యే చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి పనితీరుకు సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు విమర్శించారు.



# గచ్చిబౌలి పబ్ లలో ఈగల్ టీం తనిఖీలు

దశ, హైదరాబాద్: గచ్చిబౌలి పోలిస్ స్టేషన్ పరిధిలో పబ్ లలో ఈగల్ టిం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కోండాపుర్ లోని క్వాక్ ఎరినా పబ్ లో తనిఖీలు నిర్వహించారు. గురువారం రాత్రి సౌత్ ఆఫ్రికా కు చెందిన ప్రముఖ డీజే బ్లాక్ కాఫీ పేరిట పబ్ నిర్వాహకులు భారీ ఈవెంట్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో ఈగల్ టీమ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో 8 మందికి డ్రగ్స్ పాజిటివ్ గా గుర్తించారు. డ్రగ్స్ పాజిటివ్ వచ్చినవారికి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కి తరలించారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఏ వి ఎన్ లేక్ ఫీల్డ్ స్కూల్ ను ప్రారంభించిన సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

]ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్,ఎమ్మెల్సీ AVN రెడ్డి , కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి,శాసన మండలి సభ చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘునందన్ రావు,MLC లు కొమురయ్య,అద్దంకి దయాకర్,రాజ్యసభ సభ్యులు వెం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు వెంకటరమణ రెడ్డి,పైడి రాకేష్ రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ కీలక సమీకరణం

మొదటి పేజీ తరువాయి

వ్యవహరించి పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారని అన్నారు. నేడు శనివారం జరగనున్న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉదయం 9 గంటలకు ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయంలో సమీకరించాలని, ప్రతి ఒక్కరి హాజరు పార్టీ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమయానికి హాజరుకావాలని కోరారు. పార్టీ శక్తి ప్రదర్శనతో ఎన్నికల్లో విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# మీ సేవ కేంద్రాల ఛార్జీలలో కీలక మార్పులు

మొదటి పేజీ తరువాయి

అందించే సేవలకు 45 రూపాయలు తీసుకునే వాళ్లు. ఇప్పుడు దాన్ని 80 రూపాయలకు పెంచారు. వాస్తవానికి ప్రభుత్వం ప్రకటించిన పెంపు 50శాతమే అయినప్పటికీ జీఎస్టీని కూడా పరిగణలోకి తీసుకుంటే ఈ భారం 77 శాతం నుంచి 78 వరకు పెరుగుతుంది. ఈ ధరల పెంపు ముఖ్యంగా సర్టిఫికెట్లు కోసం మీ సేవ కేంద్రాలకు వెళ్లి వారిపై ప్రభావం చూపనుంది. ఇప్పటి వరకు కుల ధ్రువీకరణ పత్రం తీసుకునే వారు కేవలం 45 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. ఇప్పుడు ఆ సర్టిఫికెట్ కోసం 80 రూపాయలు చెల్లించాలి. గతంలో దరఖాస్తుతోపాటు నాలుగు కంటే ఎక్కువ పేజీలు స్కాన్ చేయాల్సి వస్తే పేజీకి రెండు రూపాయలు వసూలు చేసే వాళ్లు ఇప్పుడు అది 2.50కు పెంచారు. ప్రజలపై భారం వేసిన ప్రభుత్వం మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు ఊరట కల్పించింది. వారి కమిషన్లు పెంచింది. కేటగిరి ఏలో సేవలకు గతంలో 13 రూపాయల కమీషన్ ఉండేది. దీన్ని ఇప్పుడు 40.34 రూపాయలకు పెంచారు. కేటగిరి బీ సేవలకు 52.10 రూపాయాల కమిషన్ ఇస్తారు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ కొత్త ధరల కంటే మీ సేవ కేంద్రాల నిర్వాహకులు అదనంగా వసూలు చేయడానికి లేదు. అలా ఎవరైనా వసూళ్లకు పాల్పడిదే 1100 లేదా 18004251110 నెంబర్లకు ఫోన్ చేయవచ్చు లేదా. meesevasupport@telangana.gov.inకు మెయిల్ చేయవచ్చు.

# కేబీఆర్ పార్క్ దగ్గర ట్రాఫిక్ డైవర్షన్

మొదటి పేజీ తరువాయి

తీసుకొని ఇందిరానగర్, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5, రోడ్ నెంబర్ 10 మీదుగా మాదాపూర్ రోడ్ నెంబర్ 45 కి వెళ్లేందుకు వన్ వే ను ఏర్పాటు చేయబోతున్నాం. రోడ్ నెంబర్ 45 నుండి పంజాగుట్ట వైపు వచ్చే వాహనాలను జూబ్లీహిల్స్ చెక్పోస్ట్ మీదుగా కేబిఆర్ పార్క్ ముందు నుండి వన్వే లో భాగంగా రోడ్ నెంబర్ టు వైపు మళ్ళి ఇస్తాం. రోడ్ నెంబర్ 10, 12 నుండి వచ్చే వాహనాలన్నీ అగ్రసేన్ మహారాజ్ జంక్షన్ నుండి జర్నలిస్ట్ కాలనీ బాలకృష్ణ ఇంటి ముందు నుండి జూబ్లీ చెక్పోస్ట్ మీదుగా కేబీఆర్ పార్కు చేరుకునే విధంగా డైవర్షన్ ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్ ప్రజలందరికీ హైదరాబాద్ ట్రాఫిక్ అడ్వైజరీ లో భాగంగా తెలియజేస్తున్న సూచనలను పాటించి ప్రజలందరూ సహకరించాలని అయన అన్నారు.

# ....టెక్స్‌టైల్ రాజధాని




మొదటి పేజీ తరువాయి

నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని తెలిపారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అందుబాటులో ఉందని వివరించారు.హైదరాబాద్ ఫిల్మ్ ప్రొడక్షన్‌కు హబ్‌గా మారుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలు ఏర్పాటు చేస్తున్నాయని సీఎం అన్నారు. బాలీవుడ్‌తో పాటు ఇప్పుడు హాలీవుడ్ కూడా హైదరాబాద్ వైపు చూస్తోందని, సినిమా పరిశ్రమ ఫ్యాషన్ అవసరాలను స్థానికంగానే తీర్చేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని, యువతకు, ముఖ్యంగా మహిళలకు నైపుణ్య శిక్షణ ఇస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com